TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...


మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 41 | మంగళవారం, 24 సెప్టెంబర్, 2024 | పేజీలు 05 | వేల రూ: 04/-

### స్పెన్సర్స్ సూపర్ మార్కెట్లలో
## క్లియరెన్స్ సేల్ జాతర

- గల్లీకో సూపర్ మార్కెట్
- ఏరియాకో హైపర్ మార్కెట్
- అందరూ వాటికే అలవాటు
- స్పెన్సర్స్ సూపర్ మార్కెట్ మాత్రం షాకింగ్ డెసిషన్
- త్వరలోనే స్పెన్సర్స్ మార్కెట్ మూసేయనున్నట్లు తెలుస్తోంది
- ప్రతి ప్రోడక్ట్ మీద 40 శాతానికి పైగా డిస్కౌంట్
- భారీ డిస్కౌంట్లతో స్టోర్లకు ఎగబడుతున్న జనం




# బాధ్యులు ఇంజనీర్లు..



- ప్రాథమికంగా 20 మంది గుర్తింపు.. వీరిలో ఏఈఈ నుంచి ఈఎన్సీ వరకూ!
- మేడిగడ్డ కుంగుబాటుపై క్రమశిక్షణ చర్యలు
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ యోచన
- ఉద్దేశపూర్వకంగానే విచారణను తప్పుదోవ
- పట్టించడానికి ప్రయత్నించారని గుర్తింపు
- విజిలెన్స్ మధ్యంతర నివేదికలో ఇదే ప్రస్తావన
- నెలాఖరుకు పూర్తిస్థాయి నివేదిక ఇచ్చే చాన్స్
- విచారణకు కాగ్ అధికారిని పిలవాలని నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 23 : మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు ప్రాథమికంగా ఇంజనీర్లను బాధ్యులను చేయనున్నారా!? ఇప్పటి వరకూ పూర్తయిన విచారణ ప్రకారం.. ఏఈఈ నుంచి ఈఎన్‌సీ వరకూ దాదాపు 20 మంది ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే అంటున్నాయి కమిషన్ వర్గాలు! పలువురు ఇంజనీర్ల అవినీతి, అలసత్వం బ్యారేజీల వైఫల్యానికి కారణమని భావిస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే, విచారణను తప్పుదోవ పట్టించిన, నేరపూరితంగా వ్యవహరించిన ఇంజనీర్లపై క్రమశిక్షణ చర్యలకు సిఫారసు చేసే యోచనలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఉంది. అవినీతి నిరోధక చట్టం కింద వీరిపై క్రిమినల్ కేసుల నమోదుకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని యోచిస్తోంది.

అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టుతో ముడిపడిన కేసులో ఉన్న ఇంజనీర్లపై కఠిన చర్యలకు ఉపక్రమించాలని, వీరికి పదోన్నతులు కూడా ఇవ్వరాదంటూ ప్రభుత్వానికి లేఖ రాయాలని యోచిస్తున్నట్లు సమాచారం. కొంతమంది ఇంజనీర్లు ఉద్దేశపూర్వకంగానే విచారణను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించారని కమిషన్ ఇప్పటికే గుర్తించింది. ఇందులో భాగంగానే, తాము అడిగిన డాక్యుమెంట్లు ఇవ్వకుండా సహాయ నిరాకరణ చేశారని, విచారణలోనూ సహకరించలేదని గుర్తు చేస్తోంది. నిజానికి, మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు దాదాపు 33 మంది ఇంజనీర్లను బాధ్యులను చేస్తూ నీటిపారుదల శాఖ ఓ జాబితా సిద్ధం చేసింది. బ్యారేజీ వైఫల్యానికి ఇంజనీర్లు కారణమంటూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కూడా ఇప్పటికే మధ్యంతర నివేదికను సమర్పించింది.

# సన్నం, దొడ్డు వడ్లు వేర్వేరుగా కొనుగోలు



హైదరాబాద్, సెప్టెంబరు 23 సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యాచరణ ప్రణాళికను కూడా సిద్ధం చేసింది. వచ్చే జనవరి నుంచి ప్రజాపంపిణీ వ్యవస్థ(పీడీఎస్) ద్వారా సన్నబియ్యం పంపిణీకి సమాయత్తమవుతున్న ప్రభుత్వం.. ఈ సారి అక్టోబరు మొదటి వారం నుంచే ధాన్యం సేకరణను ప్రారంభించాలని భావిస్తోంది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా

- 7,139 కేంద్రాలు.. 91 లక్షల టన్నుల ధాన్యం అంచనా
- సన్నాలకు ఈ సీజన్ నుంచే రూ.500 బోనస్
- బకాయిలున్న మిల్లర్లకు ధాన్యాన్ని ఇచ్చేది లేదు
- పొరుగు రాష్ట్రాల నుంచి రాకుండా చెక్‌పోస్టులు
- జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ
  మంత్రి ఉత్తమ్

7,139 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి 91.28 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు ప్రణాళిక రూపొందించింది.

## ధూల్‌పేట లేడీ డాన్ అరెస్ట్..




- ఐటీ ఉద్యోగులే ఆమె టార్గెట్..
- కథ మామూలుగా లేదుగా..!

# పట్టా కోసం డిగ్రీ.. పొట్టకూటి కోసం మినీ డిగ్రీ!



- సరికొత్త కోర్సులను తెస్తున్న ప్రభుత్వం
- విద్యార్థులకు ఉద్యోగం గ్యారంటీ
- ఫైనాన్స్, బీమాలో నైపుణ్య శిక్షణ..
- 18 ఇంజనీరింగ్, 20 డిగ్రీ కాలేజీల్లో
- 10 వేల మంది విద్యార్థులకు ట్రైనింగ్
- ఈ విద్యా సంవత్సరం నుంచే అమల్లోకి
- రేపు ప్రారంభించనున్న సీఎం రేవంత్

హైదరాబాద్, సెప్టెంబరు 23 : "ప్రస్తుతం డిగ్రీలు పూర్తి చేసుకున్నవారు పట్టాలు మాత్రమే పొందుతున్నారు. పొట్టకూటి కోసం కావాల్సిన ఉద్యోగాలు మాత్రం సాధించలేకపోతున్నారు. పరిశ్రమల అవసరాలకు సరిపడేలా నైపుణ్యాలు పెంచుకుంటే ఉద్యోగాలు సులభంగా సాధించవచ్చు" ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదేపదే చెప్పే మాటలివి. ఈ దిశగా విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది.

## యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ పై సమావేశం

- హోటల్ టూరిజం ప్లాజా లో చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం
- యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పలు సూచనలు చేశారు.
- పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు అవసం




## రాజకీయాల కోసం ఆస్పత్రులను వాడుకోవడమా?

- బీఆర్ఎస్ హయాంలో వైద్యరంగం నిర్వీర్యం
- సౌకర్యాలు, అధ్యాపకులు లేకుండానే కాలేజీల ఏర్పాటు
- మేం వచ్చాక వాటిని భర్తీ చేస్తున్నాం
- కేటీఆర్‌పై మంత్రి దామోదర ఫైర్



# ఈత ఒక సాధనంగా పాఠ్యాంశంలో చేర్చాలి

**– సామాజిక, ప్రకృతి ప్రేమికుడు కోల రవీందర్**



కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి విద్యతోపాటు ఈత లో నైపుణ్యం కలిగి ఉండటం ఎంతో మంచిది అన్నారు. ఈతరాక ఎంతోమంది విద్యార్థులు నీటి ప్రమాదంతో మృత్యువాత పడుతున్నారన్నారు. తెలుగు రాష్ట్రాలలో ప్రతి సంవత్సరం 1000 నుంచి 1500 మంది వరకు విద్యార్థులు చనిపోవడం విచార కరమన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 50 నుంచి 60 వేల మంది విద్యార్థులు నీటిలో మునిగి ఈత రాణి కారణంగా చనిపోతున్నారన్నారు. ఈతలో అనుభవం ఉన్న విద్యార్థులకు 3 నుంచి 10వ తరగతి వరకు సోషల్, సైన్స్ లలో రెండు మార్కులు అదనంగా కలపాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి ఈ నా పోరాటం, ప్రయత్నంలో గత 15 ఏండ్లుగా దివంగత మాజీ సీఎం వైయస్సార్, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ లకు పలుమార్లు విన్నవించడం, వినతి పత్రాలు అందజేయడం జరిగింది. అప్పుడు కార్యాచరణకు నోచుకోని ఈత సమస్యను ఇప్పుడైనా తమరు ఎంపీగా మా కల నెరవేర్చేందుకు కృషి చేయాలని కోరుతున్నామని తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**– దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర**



కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : 132 డివిజన్, మీనాక్షి ఎస్టేట్స్ లో 22 సెప్టెంబర్ 2024 న ఝూన్సీ రాణి మాజీ బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షు రాలు ఆధ్వర్యంలో భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈటల రాజేందర్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ ఎస్. మల్లారెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా బీజేపీ కన్వీనర్ గిరి వర్ధన్ రెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి మోగా జయశ్రీ , బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తారా చంద్ర రెడ్డి , కార్పొరేటర్, 132 డివిజన్ భరత్ సింహా రెడ్డి , మేడ్చల్ జిల్లా సంయుక్త కార్యదర్శి శివాజీ రాజు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కోకన్వీనర్ ముదునూరి నాగమణి , బీజేపీ మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నల్లా జై శంకర్ గౌడ్ , అధికార ప్రతినిధి, మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా భాజపా కమిటీ పులి బాలరాం జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడు రంగం సతీష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... భాజపా సభ్యత్వం ద్వారా లభించే ప్రయోజనాలను వివరిస్తూ, సభ్యత్వం ద్వారా ప్రజలు దేశ అభివృద్ధిలో భాగస్వాములవుతారని ప్రోత్సహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సాధించిన పురోగతిని వివరించారు. దేశ ప్రయోజనాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ భాజపాలో చేరి, దేశ నిర్మాణంలో భాగస్వాము లు కావాలని పిలుపునిచ్చారు. భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రజల్లో పెద్ద ఎత్తున ఆసక్తిని కలిగించింది, ఈ కార్యక్రమం ద్వారా దేశ సేవలో ప్రజలు తమ పాత్రను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉత్సాహంతో ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి మరియు ఇతర సభ్యులకు మా కృతజ్ఞతలు తెలిపారు.

# అమెరికాలో మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ కు ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు




హైదరాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : ప్రధాని మోదీ అమెరికా పర్యటన వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమెరికాలో ప్రవాస భారతీయుల సదస్సు ఏర్పాటు చేయగా ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. అయితే ఈ ఈవెంట్ లో అనేకమంది ఇండియన్ కళాకారులు ప్రత్యేక ప్రదర్శనలు ఇవ్వగా మన మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ కూడా స్పెషల్ ప్రఫార్మెన్స్ ఇచ్చారు. పుష్ప సినిమాలోని శ్రీవల్లి సాంగ్ తో అక్కడి ప్రేక్షకులని అలరించా రు. అనంతరం దేవి శ్రీ ప్రసాద్, హనుమాన్కైంద్, ఆదిత్య గాధ్వి.. హర్ ఘర్ తిరంగా పాట పాడుతూ ప్రధాని మోదీకి స్టేజిపైకి ఆహ్వానం పలికారు. స్టేజిపైకి వచ్చిన ప్రధాని మోదీ, దేవి శ్రీ ప్రసాద్ ని దగ్గరకు తీసుకొని కౌగలించుకొని అభినందించి ప్రశంసల వర్షం కురిపించారు. దేవితో పాటు స్టేజిపై ఉన్న మిగిలిన కళాకారులను కూడా దగ్గరకు తీసుకొని మోదీ అభినందించారు. దీంతో ఆ వీడియోలు వైరల్ గా మారాయి. అమెరికాలో ప్రవాస భారతీయుల ఈవెంట్లో స్టేజిపై మన మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ ని ప్రధాని మోదీ అభినందించడం విశేషం.

# ముగ్గురు ఎమ్మెల్యేలా అరెస్ట్



హైదరాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : రాష్ట్రంలో దిగజారుతున్న వైద్య ఆరోగ్య పరిస్థితులు, గాంధీ ఆసుపత్రిలో జరుగుతున్న మరణాల విషయంలో అధ్యయనం చేయడానికి ఆసుపత్రికి బయల్దేరక ముందే వైద్య కమిటీ సభ్యులని హౌజ్ అరెస్ట్ చేసిన పోలీసులు. రాష్ట్రంలోని వైద్య ఆరోగ్య సేవల విషయంలో అధ్యయనం చేసేందుకు ప్రభుత్వానికి ఒక నివేదిక ఇచ్చేందుకు భారత రాష్ట్ర సమితి ఏర్పాటు చేసిన ముగ్గురు డాక్టర్లతో కూడిన బృందాన్ని అడ్డుకుంటున్నారు. ఇప్పటికే కమిటీ అధ్యక్షులు మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఇండ్ల వద్దకు చేరుకున్న పోలీసులు. ముగ్గురు నాయకులను అరెస్టు చేసేందుకు పోలీసుల ప్రయత్నం చేశారు. ఆసుపత్రుల సందర్శనకు వెళ్లి పరిస్థితులను పరిశీలిస్తామంటే ప్రభుత్వం ఎందుకు భయపడుతుందని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. రాజకీయాల కోసం కాకుండా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వానికి సూచనలు ఇచ్చేందుకు నిపుణులైన డాక్టర్లుగా మేము గాంధీ ఆసుపత్రికి వెళ్తా మంటే ప్రభుత్వం ఎందుకు భయపడుతుందని, గాంధీ ఆసుపత్రిలో మా పార్టీ ప్రస్తావించిన మాతా శిశు మరణాల విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దాచిపెడుతుందా... లేదా తమ పరిపాలన వైఫల్యం బయటకు వస్తుందని భయప డుతుందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తమ ఇండ్ల నుంచి వెంటనే వెళ్లిపోవాలని, ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి పిరికిపంద చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు.

# అన్నా విలేఖరన్న నీ బాధ్యత గొప్పది అన్న... మధుప్రియ గొంతులో ఆణిముత్యం పాట

**– విలేఖరుల కష్టాలు నష్టాలు వివరిస్తూ సాగిన పాట**

హైదరాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : ప్రముఖ గాయని చిన్న వయసులోనే అందరి మనసులు దోచుకున్న సింగర్ మధుప్రియ విలేఖరుల కష్టాలు నష్టాలు తెలియజేస్తూ పాడిన పాట జర్నలిస్టులను ఎంతో ఆకట్టుకుంది. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ఆమె పాడిన పాటలు ఆడపిల్లలపై ఆడపిల్లనమ్మా అని పాడిన పాటలు తెలుగు రాష్ట్రాలలో ప్రజల హృదయాలలో చిరకాల స్థాయిగా నిలిచిపోతాయి. ఏ గాయని గాయకులు విలేకరుల కష్టాలు బాధలు గమనించకపోయినా తను పాడిన అన్నా విలేఖరన్న పాట ఇప్పుడు రెండు రాష్ట్రాలలో చరిత్ర సృష్టించబోతుందని చెప్పవచ్చు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను పరిష్కరించుకోండి

**– ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు**

గద్వాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన బాధితులు జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహిస్తున్న లోక్ అదాలత్ ఇంకా వారం రోజులు తమ కేసులు పరిష్కరించుకోవ డానికి అవకాశం ఉన్నట్లు గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు అన్నారు. సోమవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కార్యాలయం లో ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో కేసులో పట్టుబడ్డ వాహనదారులు లోక్ అదాలత్ లో తక్కువ జరిమానా తో మీ యొక్క కేసులను పరిష్క రించుకోగలరని అన్నారు. నేరస్తులకు జైలుకు వెళ్లకుండా కేసులు పరిష్కరించుకోవచ్చని ఆయన అన్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో మీ వివరాలు తెలియచేసి, కోర్టు విధించి న జరిమానాను చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు సూచించారు.





# మద్దూరు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన మాజీ ఎమ్మెల్యే

నారాయణ పేట్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 23. నారాయణ పేట్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండల కేంద్రంలోని ఆసుపత్రిని తనిఖీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పరిశీలించారు, గత ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి అన్ని సదుపాయాలు కల్పించాగా మద్దూరు ఆసుపత్రిలోని అన్ని వైద్య పరికరాలు మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడాన్ని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారు తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లో పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రమంతా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. రోగులకు మందులు లేక 3 నెలలు అవుతుంది అంటే దీనికి సంబంధించిన అధికారులు ఆరోగ్య శాఖ మంత్రి ఏం చేస్తున్నారని, గత ప్రభుత్వంలో ఎవ్వరికీ ఎలాంటి హానీ కలగకుండా దగ్గర ఉండి అన్ని సదుపాయాలు కల్పించామ ని అన్నారు ఈ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అయితే సీఎం అవుతాడు అని రేవంత్ రెడ్డిని గెలిపిస్తే కొడంగల్ రైతులనే కాక రాష్ట్ర ప్రజలంతా రోడ్లపైకి వచ్చి దర్నాలు చేసే పరిస్థితి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు.



# మాదాపూర్ కావూరి హిల్స్ లో హైడ్రా కూల్చివేతల



హైదరాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : మాదాపూర్లోని కావూరి హిల్స్ లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు ఉదయం నుంచి కొనసాగుతున్నాయి. మాదాపూర్ లోని కావేరి హిల్స్ పార్కు స్థలంలో వెలిసిన అక్రమ షెడ్లను తొలగించారు. గతంలో కావూరి హిల్స్ పార్కు స్థలంలో టెన్నిస్ అకాడమీ ఏర్పాటు చేశారు. పార్కులో టెన్నిస్ అకాడమీ పై కావూరి హిల్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో హైడ్రా కి ఫిర్యాదు చేశారు. కావూరి హిల్స్ అసోసియేషన్ ఫిర్యాదుతో అక్రమ షెడ్లను కూల్చి వేశారు. అక్రమ నిర్మాణాలు తొలగించి కావూరి హిల్స్ పార్కు పేరిట బోర్డు ఏర్పాటు చేసుకున్నారు. పార్కు స్థలాన్ని 25 ఏళ్ల లీజుకు తీసుకున్నామని టెన్నిస్ అకాడమీ నిర్వాహకులు తెలిపారు. గడువు తీరకముందే అన్యాయంగా నిర్మాణాలు తొలగించారని ఆరోపణలు చేశారు. కావురి హిల్స్లోని అక్రమ నిర్మాణాల కూల్చి వేతపై హైడ్రా కమిషనర్ స్పందించారు. కోర్టు ఆదేశాలతోనే కావూరి హిల్స్లోని టెన్నిస్ అకాడమీ కూల్చివేశామని హైడ్రా అధికారి రంగనాథ్ తెలిపారు.

# తిరుమల లడ్డు కల్తీ అపచారంలో బిజెపికి భాగస్వామ్యం ఉన్నట్లేనా..?

**– కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలి**
**– కేంద్రంపై బండి సంజయ్ ఒత్తిడి తీసుకురావాలి**
**– కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : తిరుమల తిరుపతిలో లడ్డు కల్తీ జరగడం అత్యంత దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా తిరుమలలో లడ్డు కల్తీ కావడం, దీనికి సంబంధించిన అపచారంలో బిజెపికి భాగస్వామ్యం ఉన్నట్లేనా అన్న అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయని ఆరోపించారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు కల్తీ వ్యవహారం జరగడం దుర్మార్గమైన చర్యగా దుయ్యబట్టారు. గతంలో టిటిడి పాలకమండలి సభ్యులుగా 24 మందిని, ప్రత్యేక ఆహ్వానితులుగా 52 మందిని, నలుగురిని ఎక్స్ ఆఫీసియో మెంబర్లుగా నియమించారని చెప్పారు. ఇందులో ఎక్కువ శాతం కేంద్ర మంత్రులు, బిజెపి ముఖ్య మంత్రులు, బిజెపి నేతలు సిఫార్సు చేసిన వారిని నియమించారని ఆరోపించారు. లడ్డు తయారీకి ఉపయోగించే నెయ్యి, ఇతర సరుకుల కొనుగోలు ప్రక్రియ బోర్డు సభ్యులు పర్యవేక్షిస్తుంటారని, వారికి దానిపై పూర్తి అవగాహన ఉంటుందని తెలిపారు. పర్యవేక్షణ లేకుండా కల్తీ వస్తువులతో లడ్డులు తయారు చేయడం దారుణమని పేర్కొన్నారు. టిటిడి బోర్డు మెంబర్లకు తెలియకుండా లడ్డు కల్తీ ఎలా జరిగిందో, దీనికి కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్సిపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో అంటగాగిన విషయం ప్రజలందరికీ తెలుసు అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో గత వైఎస్ ఆర్సిపీ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. టీటీడీ పాలకమండ లిలో బిజెపి వాళ్లే ఎక్కువ శాతం ఉన్నారని, నెయ్యి, ఇతర సరుకుల కొనుగోళ్లకు సంబంధించిన నిర్ణయాల్లో వీరిదే కీలక పాత్ర ఉంటుందని ఆరోపించారు. లడ్డు తయారీలో ఏమేం వాడుతున్నారో.. నాణ్యతగా తయారు చేస్తున్నారా.. లేదా.. పర్యవేక్షించాల్సిన బాధ్యత టిటిడి బోర్డు మెంబర్లకు ప్రధానంగా ఉంటుందని పేర్కొన్నారు. కనీసం దానిపై దృష్టి పెట్టకపోవడం అత్యంత దురదృష్టకరమని చెప్పారు. లడ్డు కల్తీ సంబంధించిన అపచారానికి బిజెపి పెద్దలు, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా.. అని ప్రశ్నించారు. లడ్డూల తయారీలో నాణ్యత ప్రమాణంలో పాటు చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సింది ఉంటుందని పేర్కొన్నారు. ఆ సోయి అప్పటి అప్పటి వైఎస్ఆర్సిపీ ప్రభుత్వం, బిజెపి పెద్దలకు లేకపోవడం వల్లే ఇలాంటి వ్యవహారం బయటకు వచ్చిందని తెలిపారు. భక్తుల ప్రజల మనోభావాలతో బిజెపి వాళ్లు ఆటలాడుకోవడం ఇకనైనా మానుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ లడ్డు కల్తీపై స్టేట్మెంట్లు ఇవ్వడం కాకుండా, ఈ వ్యవహారంపై విచారణ త్వరగా జరిపించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఆ సమయంలో బిజెపి తరఫున టీటీడీ పాలకవర్గ సభ్యులుగా వ్యవహరించిన వారిని పార్టీ నుంచి బహిష్కరించే బాధ్యత బండి సంజయ్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. లడ్డు కల్తీ వ్యవహారంలో వారి నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుందని ఆరోపించారు. బండి సంజయ్ బిజెపి అధిష్టానంతో ఇలా చేయించే దమ్ము.. ఉందా అని ప్రశ్నించారు. దోషులను కఠినంగా శిక్షించేలా చూడాలని సూచించారు. లడ్డు కల్తి వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే నిజా నిజాలు నిగ్గు తేల్చేందుకు కేంద్ర స్థాయిలో విచారణ జరిపేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి దోషులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. మహా ప్రసాదంగా భావించే తిరుమల లడ్డూనూ చివరకు కల్తీ చేయడం నీచమైన చర్య అని మండిపడ్డారు. దేశంలోని ప్రముఖ ఆలయాల్లో ప్రముఖ ఆలయాల్లో లడ్డూలు, ప్రసాదం తయారీలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఘటన జరిగిన తర్వాత బాధపడడం కాకుండా, ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల మనోభావాలకు సంబంధించిన సున్నితమైన అంశాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని వెలిచాల రాజేందర్ రావు సూచించా రు. తిరుమలలో లడ్డు కల్తీ లాంటి ఘటనలు ఇకముందు రాబోయే రోజుల్లో జరగకుండా కేంద్ర ప్రభుత్వం, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకో వాలని కోరారు.

# ట్రైబల్ వెల్ఫేర్ ఆర్సీఓ కార్యాలయంను ముట్టడించిన గిరజన సంఘం నేతలు

**– మంత్రి సీతక్క ప్రమేయంతో ములుగు జిల్లాకు తరలించాలనే కుట్ర**
**– గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హరినాయక్**




మహబూబాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనే 16 గురుకులాలు వున్నాయని ,ములుగు జిల్లాలో కేవలం 10 మాత్రమే వున్నాయని మహబూబాబాద్ జిల్లా నుండిగురుకులా లను తరలిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హరినాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో ఎప్పటి నుండో కొనసాగుతున్న ఆర్సీఓ కార్యాలయంను ములుగు జిల్లాకు తరలించాలని కొంత మంది మంత్రి అండదండలతో కుట్ర చేస్తున్నారని , తక్షణమే ఆ ఆలోచనను వెనక్కి తీసుకోవాలని,ఇప్పటికే ఐటిడిఏ ఆఫీసు ములుగు సమీపంలోని ఏటూరునాగారం లో వుందని,మళ్ళీ ఆర్సీఓ కార్యాలయంను ములుగు తరలించడం అంటే మహబూబాబాద్ జిల్లా ప్రాంత వాసులకు అన్యాయం చేయడమేనని ధ్వజమెత్తారు. మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో కచ్చితంగా వుండాల్సిందేనని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం నేతలు చందు,తరుణ్,అన్వేష్,వినయ్, నితిన్ , అరుణ్, ప్రసాద్, కళ్యాణ్, సునీల్,సాగర్, సిద్ధార్థ,వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యూత్ కమిటీ ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ పూజలు



కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : విశ్వ బ్రాహ్మణ యజ్ఞ మహోత్సవం అనంతరం ఐదు రోజులు పూజలు నిర్వహించి విశ్వకర్మ భగవానుని ఆదివారము సాయంత్రం రథోత్సవాన్ని పురస్కరించు కొని గణేష్ నగర్, సాయి కాలనీ అభయాంజనేయ స్వామి మరియు నల్లపోచమ్మ తల్లి ఆలయం నుంచి కన్నె కంటి లక్ష్మణ్ చారి మరియు మండల అధ్యక్షులు బాల బ్రహ్మ చారి విశ్వకర్మ రదాన్ని జెండా ఊపి ఊరేగింపు కార్యక్రమాన్ని మొదలు పెట్టారు అనంతరం అంగరంగ వైభవంగా ఊరేగింపుగాతీస్తూ నిమజ్జనానికి తరలివెళ్లారు ఈ యొక్క ఉత్సవానికి మండల అధ్యక్షులు బాల బ్రహ్మాచారితో పాటు రాజు చారి , ప్రవీణ్ చారి , శేష చారి , రామ్మూర్తి చారి, ఎస్ ఆర్ శ్రీనివాస్ చారి విశ్వకర్మ కాలనీ శివ చారి, శ్రీనివాస్ చారి మరియు మండల కమిటీ సభ్యులు, మరియు యూత్ కమిటీ సభ్యులు వెంకట్ చారి, భజరంగ్ చారి, శివ కుమార్ చారి, శ్రీకాంత్ చారి, శివా చారి, వెంకటేష్ చారి, సురేష్ చారి, మోహన్ చారి, శివ, జ్ఞానేశ్వర్ మరియు కమిటీ సభ్యులు అందరూ విశ్వకర్మ సభ్యులు, భక్తులు మొదలగువారు అనేక సంఖ్యలో పాల్గొని విజయవం తం చేశారు.

# ప్రభుత్వాలు మారిన... పేద విద్యార్థుల బతుకులు మారవా

**– విద్యారంగా సమస్యలను పరిష్కరించాలి**

**– ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేశ్**




ల్గొండ ప్రతినిధి/ మన వెలుగు దినపత్రిక / సెప్టెంబర్ 23 భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ ప్రజాతంత్ర బాధ్యులు నల్ల వెంకటయ్య ఈ దీక్షలో కూర్చున్న సభ్యులకు పూలమాల లు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్నట్టుగా రాష్ట్రంలో 540 గురుకులాలు ఉంటే ఆ గురుకులాల సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారనిన్నారు స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకునే విద్యా ర్థులకు రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉంటే పై చదువులు ఎలా సాధ్యమని ఆవేదన వ్యక్తపరిచారు అదేవిధంగా సంక్షేమ వసతి గృహాలలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులకు 33 రూపాయల అరవై పైసలు తోటి మూడు పూటల భోజనం పెట్టడం ద్వారా పౌష్టికాహారం ఎలా సాధ్యమవుతుంది న్నారు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మేస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అత్యాచారాలు దొంగతనాలు చేసిన వారికి నిందితులకు 50పై చిలుకు రూపాయల తోటి మూడు పూట భోజనం పెడుతున్నారంటే విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ ఉన్నట్టుగా స్పష్టంగా కనబడుతుంది విద్యార్థుల సమస్యలు తెలియజేయడమంటే ఇంతవరకు కూడా కొత్త ప్రభుత్వం లో విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం చాలా దుర్మార్గమైన విషయమని తక్షణమే విద్యాశాఖ నియమించాలని అన్నారు, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ విద్యారంగా సమస్యలు పరిష్కరానికి చేసే ఈ దీక్ష ఇంతటితో ఆగదు ఈనెల 27 న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను ఐక్యం చేసి చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామన్నారు సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ,పొట్ల రాకేష్,జిల్లెల్ల ఇద్ది రాములు,నెర్లపల్లి జైచరణ్,గోలి శివ,ఉంగరాలు శివయ్య, నేలపల్లి భాను,కావ్య,నందిని,మంజుల, మహేశ్వరి, రామావత్ చరణ్ తేజ్, మనోహర్,అశోక్, తదితరులు పాల్గొన్నారు

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలి

**– తహసిల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకుల ధర్నా**

కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని మరియు ఆర్నకొండల్లో నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేసి సంబంధిత లబ్ధిదారులకు అప్పగించాలంటూ భారతీయు జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో 200 మంది లబ్ధిదారులతో కలిసి బిజెపి నాయకులు కార్యకర్తలు చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా వెళ్లి చొప్పదండి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. చొప్పదండి పట్టణంలో 169 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి తొమ్మిది కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ల పనులు మధ్యలో నిలిపివేసి నాడు తెరాస, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుపేద లబ్ధిదారులకు తీరని అన్యాయం చేస్తున్నాయని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గత పది నెలలుగా ఏ ఒక్కరోజు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి తాగునీరు ఉచిత కరెంటు తారక మంత్రమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులైన డబుల్ బెడ్ రూమ్ లకు మంచినీటి సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. ఇంటింటికి ఉచిత కరెంటు ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కనీసం కరెంట్ కనెక్షన్ ఇవ్వడం లేదని 2022 డిసెంబర్లో లబ్ధిదారులకు ఇంటి నంబర్లు కేటాయించిన ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో ఆయా ఇండ్లపై నంబర్లు రాయకపోవడంలో మతలబు ఏమిటో వివరించాలని కృష్ణారెడ్డి ప్రశ్నించారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలలు అయినా కూడా పది లక్షల రూపాయల వెచ్చించి కరెంటు, నీటి సౌకర్యం కల్పించకపోవడంతో నాలుగు కోట్లతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా మారిపోయాయని ఒకవైపు పేద లబ్ధిదారులు పశువుల కొట్టాల్లో పూరి గుడిసెల్లో తాటిపత్రుల కింద వర్షాలకు నానా అగచాట్లు పడుతుంటే కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో మేకలు గొర్రెలు బర్రెలు నివాసం ఉండడం ఎంతవరకు సమంజసమో కాంగ్రెస్ నాయకులు వివరించాలన్నారు. అనంతరం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడు తూ.. నెల రోజులలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు ప్రారంభించి లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే గ్రామ గ్రామాన నిరాహార దీక్ష శిబిరాలు నిర్వహిస్తామని ఆందోళన లు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం చొప్ప దండి తాసిల్దార్ కు బిజెపి నాయకులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేయాలని వినతి పత్రం సమర్పించారు. జిల్లా కార్యదర్శి చెపూరి సత్యనారాయణ, మొగిలి సారయ్య, జక్కుల శంకర్,రాజన్నాల రాజు,కొలిమికుంట మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్, గుండేటి శివకృష్ణ, తాడురీ రామకృష్ణ,జిట్ట కుమర్ , గుర్రం సమరసింహారెడ్డి, తాడురి శివకృష్ణ, పెద్ది వీరేశం,అనుకారి సాయికృష్ణ, చల్ల అనూష్,పొన్నల అజయ్,లబ్ధిదారులు లక్ష్మి శారద విజయలక్ష్మి బోయిన శాంత, కదారి కనకమ్మ, మానుపాటి శాంత,మాచర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**– సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి**

నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : జాతీయ కార్మిక సంఘాలు ప్రజాసంఘాల పిలుపుమేరకు నల్గొండ పట్టణంలో సుభాష్ విగ్రహం వద్ద నల్ల జెండాలతో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కనీస వేతనాల చట్టం, పనిగంటల చట్టం, బోనస్ చట్టం,



ప్రమాదాల కు నష్టపరిహారం చట్టం తదితర 44 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లుగా పార్లమెంటులో ఆమోదించిందని ఆరోపించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ యాజమాన్యాలకు తొత్తులుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ విధానం ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలను 70 ఏళ్ల కృషితో పెంచుకున్న ఆస్తులను ధ్వంసం చేయడానికి బరితెగించిందని అన్నారు. మార్పు చేసిన లేబర్ కోడ్ ల వలన వేతనాల పెంపు కోసం బేరసారాలాడే హక్కు కార్మిక వర్గం కోల్పోతుందని, నూతనంగా యూనియన్లు ఏర్పాటు చేసుకోవడానికి కష్టతరమైన నిబంధనలు విధించి కార్మికులను సంఘాలు పెట్టుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఎఫ్ఐ హమాలి యూనియన్ అధ్యక్షులు పల్లె నగేష్, ఎలక్ట్రిసిటీ స్టోర్ అమాలి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శంకర్, ఎఫ్సీఐ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాంద్ర శ్రీనివాస్, తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజెంటిటివ్ యూనియన్ నల్గొండ బ్రాంచ్ కార్యదర్శి రావుల రవికుమార్, ఉపాధ్యక్షుడు చెనగోని మహేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మన్నె శంకర్ వివిధ సంఘాల నాయకులు యాదగిరి రెడ్డి,నర్సింహ, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**– బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీ దారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొ ని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదుల పై తక్షణమే చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.



## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 8 రోజుల జైలు శిక్ష

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 8 రోజుల జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ గంప కరుణాకర్ సోమవారం తీర్పునిచ్చారు. ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం తెలిపిన వివరాల ప్రకారం... కొరవేని పెద్దిరాజు (38), పాత గూడూరు, కరీంనగర్ కి చెందిన పెద్దిరాజు అతిగా మద్యం సేవించి వాహనం నడిపినందుకు అతని పై కేసు నమోదు చేసి సంబంధిత కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి 8 రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని. మద్యం సేవించి వాహనాలు నడపటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని, మీ అజాగ్రత్త చర్య వల్ల మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ సూచించారు.



## ప్రజావాణిలో పలు దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా. సోమవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా ప్రజావాణి లో ఆర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను ఓపిగ్గా విని సంబంధిత అధికారుల కు అర్జీదారుని యొక్క సమస్యను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా 160 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణి లో సీఈఓ జితేందర్ రెడ్డి, డిఆర్డివో సాయన్న, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## 1989 పోలీసు బ్యాచ్ మిత్రుల ఉదారత

ఆదిలాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : ఆదిలాబాద్ జిల్లా వాస్తవ్యుడైన ఎఎస్ఐ యూనుస్ ఖాన్ సిఐడి హైదరాబాద్ నందు విధులు నిర్వర్తిస్తూ జూలై 7 వ తారీఖున అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను ఎలాగైనా ఆదుకోవాలని మంచి ఉద్దేశంతో, తన తోటి మిత్రుడు బ్యాచ్ సభ్యుడు ఆయన యూనుస్ ఖాన్ కుటుంబ సభ్యులకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా 1989 పోలీసు బ్యాచ్ కు సంబంధించిన పోలీసు మిత్రులు కలిసి 50వేల రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ గౌస్ ఆలం చేతుల మీదుగా కొడుకు ఆదిల్ ఖాన్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ఎలాంటి సహాయ సహకారమైనా అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రయోజనాలను వెంటనే అందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోర్టు లైజన్ అధికారులు సయ్యద్ తాజుద్దీన్, ఈశ్వర్ సింగ్, రాఘువేంద్ర, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు ఏఎస్సై సుభాష్, హెడ్ కానిస్టేబుల్ అత్త ఉల్లా ఖాన్, జహీరుద్దీన్, సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ జయంతిని జయప్రదం చెయ్యండి

**– సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**



కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : స్వంతంత్ర సమరయోధుడు విప్లవ వీరకిషోరం భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఇందులో ఉద్యమకారులు, మేధావులు ముఖ్యంగా విద్యార్థులు, యువజనులు పాల్గొని జయప్రదం చెయ్యాల్సిందిగా నేడు జగద్గిరిగుట్ట కార్యాలయంలొ పత్రిక ప్రకటనను విడుదల చెయ్యడం జరిగింది 1904 సెప్టెంబర్ 28న లహోరు పట్టణంలో జన్మించిన భగత్ సింగ్ స్వాతంత్ర ఉద్యమంలో చిన్న వయసుల్లోనే పాల్గొని చంద్రశేఖర్ అజాద్ తో కలిసి హిందూస్తాన్ సోషలిస్ట్ పార్టీని స్థాపించి యువకులను స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనేలా చేసి బ్రిటిష్ వాడికి వణుకు పుట్టేలా చేసిన గొప్ప విప్లవకారుడు భగత్ సింగ్ అని అన్నారు. భగత్ సింగ్ పేరు చెబితేనే రోమాలు నిక్కబొడుస్తాయని,ఆయనలా ఉండాలని నాటి ప్రజలు వాళ్ళ పిల్లలకు భగత్ సింగ్ పేరు పెట్టుకున్నారని, అలాంటి మహానుభావుడి జయంతిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమని అన్నారు. భగత్ సింగ్ జయంతి, వర్ధంతుల నిర్వహిస్తే భగత్ సింగ్ కోరుకున్న సోషలిస్టు భావజాలం ప్రజలకు చేరితే తమ పప్పులు ఉడకవని నిర్వహించట్లేదని విమర్శించారు. నేడు బీజేపీ,ఆర్ ఎస్ ఎస్ లు జైలు శిక్షను తప్పించుకున్న సావర్కర్ ను దేశ భక్తుడిగా ప్రచారం చేస్తుంటే , అవకాశం ఉండి కూడా తల్లితండ్రులు, ఆనాటి బ్రిటిష్ వారు కూడా క్షమాభిక్ష కోరమంటే కొరకుండా ఉరితాడును ముద్దాడుతూ,ఈ దేశ స్వంతంత్రం కోసం నా ప్రాణాలు ఇవ్వడం గొప్పేమి కాదు అన్న భగత్ సింగ్ గారని, ఎవరు దేశ భక్తులో తెల్సుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తను రాసిన ఎన్నో పుస్తకాలు,లేఖలలో తాను ఈ దేశంలో సోషలిస్టు రాజ్యం వస్తేనే ప్రజలకు సమన్యాయం వస్తుందని,దేవుడే ఉంటే ప్రజలు ఇంతగా హింసకు గురవుతుంటే స్పందించడా అని ప్రశ్నించి,నేను నాస్తికుడిని ఎందుకు అయ్యాను అని పుస్తకం రాశాడని అన్నారు.తనను మీ చివరి కోరిక ఏంటని జైలర్ అడిగితే కామ్రేడ్ లెనిన్ రాసిన పుస్తకం చదవడం మధ్యలో ఉందని దాన్ని పూర్తిచేస్తానని చెప్పి తన సిద్ధాంతాన్ని ప్రకటించాడని అన్నారు. ఈ దేశ యువత, విద్యార్థులు భగత్ సింగ్ ఏ లక్ష్యం కోసమైతే పోరాడిండో ఆ లక్ష్యాల వైపు నడవాలని , ఆ విధంగా ప్రచారం చెయ్యడానికి సిపిఐ కార్యకర్తలు పునుకొని జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్,శ్రీనివాస్, సహదేవ్ రెడ్డి,రాములు కౌన్సిల్ సభ్యులు సామెల్,రవి లు పాల్గొన్నారు.

# కేవలం 15 రోజులలో 4500 ఫోన్ల టాపింగ్

**– 340 జి బి సమాచారం వెలికితీత**



హైదరాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : అక్రమ ఫోన్ టాపింగ్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ కేంద్రంగా కేవలం 15 రోజుల వ్యవధిలో ఏకంగా 4500 పైగా ఫోన్లను ట్యాప్ చేసినట్లు తాజాగా వెల్లడి అయింది. ఈ కేసులో నాలుగో నిందితుడు మేకల తిరుపతన్న బెయిల్ పిటిషన్ పై శనివారం జరిగిన వాదనల సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇదే విషయాన్ని హైకోర్టుకు వివరించారు. ఎన్నికల సమయంలో 15-30 తేదీల మధ్యనే ఇన్ని ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆయన కోర్టుకు విన్నవించారు. ఇవి బిఎస్ఎన్ఎల్ వోడాఫోన్ జియోలకు సంబంధించినవే కాగా మరిన్ని వందల ఎయిర్టెల్ ఫోన్ల నుండి ట్యాప్ అయినట్లు గుర్తించారు. ఈ కేసులో హైదరాబాద్ పోలీసులు ఇప్పటికే అభియోగపత్రం నమోదు చేశారు. మరి కొద్ది రోజుల్లో అనుబంధ అభియోగపత్రాన్ని దాకాలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రభాకర్ రావుల శ్రవణ్ రావు లను విదేశాల నుంచి రప్పించే ప్రయత్నాలు తీవ్రతరం చేసినట్టు తెలుస్తుంది. వారిద్దరిపై రెడ్ కార్నర్ నోటీస్ జారీ కోసం సిబిఐ ద్వారా ఇంటర్ పోల్ కు నివేదిక పంపించారు. ఈ క్రమంలో రెడ్ కార్నర్ నోటీస్ జారీ అయి నిందితులు ఇద్దరు భారత్ రిపోర్ట్ కు బలవంతంగా స్వదేశానికి తిప్పి పంపడం చేస్తారని పోలీసులు భావిస్తున్నారు. ఇలా నిందితులు దొరికితే అనంతరం వారిని విచారించడం ద్వారా ఫోన్ టాపింగ్ వ్యవహారంలో ఎవరెవరి ప్రమేయం ఉందన్న సమాచారం బహిర్గతం అవుతుందని నమ్మకంతో పోలీసులు ఉన్నారు. సమాచారం సేకరించిన అనంతరం దర్యాప్తు వివరాలతో అనుబంధ అభియోగ పత్రం దాఖలు చేయాలని పోలీసులు భావిస్తున్నారు.

# మహిళల్లో చైతన్యం కోసమే ఇందిరా ఫెలోషిప్

**– కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సుగుణ**




ఆదిలాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఇందిరా ఫెలోషిప్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్,ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి జిల్లా యూనిట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క తెలిపారు. ఇందిరా ఫెలో షిప్ ద్వారా రాజకీయాల్లో మహిళల భాగస్వా మ్యాన్ని ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశంగా సోమవా రం ఆదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలో ఫెలోషిప్ మెంబర్స్?కి బూట్ క్యాంప్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ శక్తి అభియాన్?లో భాగంగా ఉమెన్ ఎంప వరింగ్, ట్రాన్స్?ఫార్మింగ్ పాలిటిక్స్ అనే లక్ష్యంతో ఇందిరా ఫెలోషిప్ అనే ఒక సంస్థని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సంస్థ లక్ష్యం.. గ్రామీణ, పట్టణ, నగరాల్లో ఉన్న అన్ని వర్గాల మహిళలను ఎంపిక చేసుకుని వారికి ఇందిరా ఫెలోషిప్ పేరు మీద ఆర్థిక సహకారం అందించడం, రాజకీయాల్లో వారి భాగస్వా మ్యాన్ని ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశంగా సంస్థ పనిచేస్తోందని తెలిపారు. ఈ బూట్ క్యాంప్ సమావే శాల్లో మేధావులు,వ్యాపారవేత్తలు, డాక్టర్స్, సాంకేతిక నిపుణులు, సామాజిక, రాజకీయ నేతలతో, నేటి సమాజంలో ప్రత్యేకంగా భారత రాజకీయాల్లో మహిళల పాత్ర, వాళ్ళు ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్తు రాజకీయ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫెల్లోషిప్ తెలంగాణ కోఆర్డినేట్ శివలాల్ నేతికల్,స్టేట్ కోడినేటర్స్ సౌజన్య, విజేయాలక్ష్మి, ప్రియాంక తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్, పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి,ఇంద్రాఫెల్లోస్ సభ్యులు రూప, సుమ మహిళా జిల్లా అధ్యక్షులు ఆశమ్మా, లత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



ధర్మపురి ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : బ్రిలియంట్ పాఠశాల స్కూల్ బస్ ను చర్లపల్లి గ్రామం వద్ద డికొన్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం శనివారం ఎండపల్లి మండలం చర్లపల్లి వద్ద జిల్లా రహదారి పై బ్రిలియంట్ స్కూల్ బస్ కు డికోన్న రాచర్ల శంకర్ (55) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులు ధర్మారం బ్రిలియంట్ పాఠశాల ముందు మృత దేహంతో న్యాయం జరగాలని ధర్నా చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ధర్నాను అడ్డుకొని న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY



# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**– కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలి**

ఆదిలాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త బ్లాక్ డే నిరసన పిలుపులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన నిర్వహించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి వెంకట్ నారాయణ మాట్లాడారు. స్వాతంత్ర్య పూర్వం నుండి భారతదేశ కార్మిక వర్గం అనేక పోరాటాలు త్యాగాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మారుస్తూ కార్మిక హక్కులను కాల రాసింది. సంఘం పెట్టుకునే హక్కును జీతాల పెంపుదల కోసం బేరసారాల హక్కును సమ్మె హక్కును  దూరం చేసింది. అనేక ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటలు పని దినాన్ని 12 గంటలు చేస్తూ కార్మికులను వెట్టి చాకిరి చేసే బానిసలుగా మార్చేసింది. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో కట్టబెడుతూ స్వామి భక్తిని ప్రదర్శిస్తున్నది. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడా లని లేబర్ కోడ్లను రద్దు చేయాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో రానున్న రోజుల్లో కార్మిక ప్రజాకర్షక సంఘాలను ఐక్యం చేసి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న జిల్లా కమిటీ సభ్యులు పండుగ పొచ్చన్న ఆర్ సురేందర్ దర్శనాల నగేష్ ఐఎఫ్టియు జిల్లా నాయకులు నర్సింగ్ సుభాష్ శేషరావు కార్మిక సంఘాల నాయకులు రమాకాంత్ వెంకట్ అంకుష్ సంతోష్ పొచ్చన్న విశ్వనాథ్ గణేష్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# భారాసలో చేరిన అనామకుడికి బీజేపీకి సంబంధం లేదు

ఆదిలాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : బీజేపీ పార్టీలో లేని వ్యక్తిని బీజేపీని వదిలి భారాస లో చేరిక అని కొన్ని వార్త పత్రికల్లో రావడం విడ్డూరమని ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ పరిధిలోని నెరడి గొండ బీజేపీ మండల అధ్యక్షులు సాబ్లే సంతోష్ సింగ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులకు ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ ప్రెస్ నోట్ లో ఆయన కొన్ని విషయాలను ప్రస్తావిస్తూ%% భారాస పార్టీలో ఉన్న వాళ్లకు మళ్ళీ మళ్ళీ కండువా కప్పుతూ బీజేపీ వాళ్లు వారి పార్టీలో చేరారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారం లేకపోవడంతో భారాస వాళ్ళు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో నేరడిగొండ మండలంలో భారసను ప్రజలు మూడో స్థానాన్ని కట్టబెట్టారని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన భారాసకు తమ పార్టీ కూడా ఉందనే విషయాన్ని ప్రజలు ఎక్కడ మర్చిపోయారో అనే భయం చుట్టుకుందని , కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదగడాన్ని సహించలేక ఇలా బట్ట కాల్చి మీద పడేస్తున్నారని విమర్శించారు. ఎవరైతే బీజేపీ నుండి చేరిన వ్యక్తి అని ప్రచారం చేస్తున్నారో ఆయనకు ఇప్పటివరకు బీజేపీ సభ్యత్వం కూడా లేదని ఎవడో అనామకుడిని తీసుకొచ్చి బీజేపీ సభ్యుడు అనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా నమన్నారు. పార్టీలో చేరే వ్యక్తి ఎవరో ముందు వెనుక ఆలోచించకుండా వారి అనుచరులు ఎమ్మెల్యే గారి దగ్గర మార్కులు కొట్టేయాలని ఎవరిని పడితే వారిని తెచ్చి చేర్పించాలనే తాపత్రయపడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే గారి అనుచరులలో ఆధిపత్య పోరు నడుస్తుం దని అన్నారు. బీజేపీ కార్యకర్తలెవరు కూడా తాము నమ్మిన సిద్ధాంతాన్ని, ధర్మాన్ని వదిలి వేరే పార్టీలోకి వెళ్లే సాహసం చేయరన్నారు. గతంలో ఊరికో బీజేపీ కార్యకర్త లు ఉండేవారని కానీ ఇప్పుడు పరిస్థితి మారిందని ప్రతీ ఊరిలో పదుల సంఖ్యలో బీజేపీ కార్యకర్తల సైన్యం ఉన్నదని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని తెలిసి ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని విమర్శించారు. ఎవరైనా చేరితే అధికార కాంగ్రెస్ పార్టీలో పనులు జరుగుతాయని చేరుతారే తప్ప అసలు అధికారంలో లేని భారాసలో ఎందుకు చేరుతారని ప్రశ్నించారు. భారాస వాళ్లు తమకు తాము అతిగా ఊహించుకుంటున్నారని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అని భారాస అసలు పోటీయే కాదని స్పష్టం చేశారు. అందుకు ఉదాహరణ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తుచేసుకోవాలని హితవు పలికారు.



# బాధిత కుటుంబ సభ్యులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం

**– ఇద్దరు పోలీస్ కుటుంబ సభ్యులకు  5 లక్షల శాలరీ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ అందజేత**

ఆదిలాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : 24 గంటలు విధులలో ఉంటూ, ప్రజా శ్రేయస్సుకు అహర్నిశలు పాటుపడే పోలీసు యంత్రాంగం బాగోగులు, ఇన్సూరెన్స్ విషయాలను జిల్లా పోలీసు అధికారి గౌస్ ఆలం సునిచితంగా, సంపూర్ణంగా పరిశీలించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు శాలరీ ప్యాకేజ్ అకౌంట్ లోకి మార్చడం జరిగింది. ప్రమాదవశాత్తు గాని, యాక్సిడెంట్ కారణంగా కానీ, సాధారణంగా గాని సిబ్బంది మరణించినట్లయితే త్వరితగతిన ఇన్సూరెన్స్ కుటుంబ సభ్యులకు  అందించి చేయూతనందించాలనే సదుద్దేశంతో, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరి అకౌంట్లో పోలీస్ శాలరీ ప్యాకేజీకి మార్చడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సంవత్సరం హఠాత్ మరణం చెందిన ఆర్ఎస్ఐ జి మారుతి మరియు కే మార్కండేయ కుటుంబ సభ్యులకు చెరి ఐదు లక్షల చొప్పున ఇన్సూరెన్స్ డబ్బులను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సంవత్సరం మార్చి 19వ తారీఖున రిజర్వ్ ఇన్స్పెక్టర్ జి మారుతి హఠాత్ మరణం తో కుటుంబ సభ్యులు భార్య జి సాగర్ బాయ్, జి సుభాష్ లకు చేయూతనందించాలని జిల్లా పోలీసు అసోసియేషన్ ద్వారా ఎస్బిఐ బ్యాంకు వారి సహకారంతో జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఐదు లక్షల రూపాయల చెక్కును అంద చేయడం, అదే విధంగా నేరడిగొండ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్న కే మార్కండేయ శివరాత్రి రోజున కుంటాలలో హఠాత్ మరణం చెందడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల శాలరీ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ లభించడం ద్వారా భార్య కే కవిత మరియు కొడుకు కే నితిన్ కుమార్లకు, కుటుంబ సభ్యులకు ఎంతగానో చేయూతనందిస్తుందని జిల్లా ఎస్పీ




పేర్కొన్నారు. రాష్ట్రంలోని మొట్టమొదటిసారి గా పోలీస్ శాలరీ ప్యాకేజీ ఇన్సూరెన్స్ ద్వారా లబ్ధి పొందిన ఇరువురి కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ తన కార్యాలయం నందు ఇరువురి కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేసి కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఎలాంటి సమస్యలకైనా జిల్లా అసోసియే షన్ సభ్యులను జిల్లా పోలీసు ఉన్నతాధికారిని సంప్రదిం చమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఆపరేషన్ బి సురేందర్రావు, డి.ఎస్.పి పోతారం శ్రీనివాస్, సిసి దుర్గం శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ లు లేనిదే బిఆర్ఎస్ నాయకులు పని చేయరు

**– సవాల్ ను స్వీకరిస్తూన్నాం...చర్చకు రండి**
**– మాజీ ఎంపీటీసీ తిరుపతి**



ధర్మపురి ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : కమిషన్ లు లేనిదే బి.ఆర్.ఎస్ నాయకులు పని చేయరని జీవోను మీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పది సంవత్సరా ల నుండి నష్ట పరిహారం ఎందుకు రాలేదు అని చేగ్యాం మాజీ ఎంపీటీసీ ప్రశ్నించారు. మీ సవాల్ ను స్వీకరిస్తు న్నామని బహిరంగ చర్చకు సిద్ధం అని అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ రంగు తిరుపతి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో 18 కోట్ల రూపాయల జీవోను జారీ చేసిన , పది సంవత్సరాల పాటు చేగ్యాం ముంపు గ్రామానికి నిధులు ఎందుకు విడుదల చేయలేదని , అసలు ముంపు గ్రామానికి రావాల్సిన 25 కోట్ల నష్ట పరిహారంను  తరిగించి18 కోట్ల కు ఎందుకు జీవోను విడుదల చేశారని ప్రశ్నించారు. ఒకసారి జీవోను పాస్ చేశాక దానిని మళ్ళీ తిరిగి సరి చేయరాదని మిగిలిన 10 కోట్ల రూపాయలు కూడా మేము ఇప్పిస్తామని తెలిపారు. మీరు ఇవ్వలేని 18 కోట్ల రూపాయలను మా ప్రభుత్వ హయాంలో ఇచ్చినందుకు మీరు క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తారా...అని అన్నారు. బి.ఆర్.ఎస్ నాయకులు కేవలం రాజకీయ సౌలభ్యం కోసమే పది సంవత్సరాలు ముంపు గ్రామ బాధితులకు నష్టపరిహారం ఆపారని , 126 కుటుంబాలకు 20 వేల నుండి 40 వేల రూపాయల వరకు లంచాలు వసూలు చేశారని కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు నందయ్య అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గ్లోబల్ ప్రచారాలు మేము చేస్తలేము అని , గత పది సంవత్సరాలుగా మా నష్ట పరిహారం రాకపోవడం బి.ఆర్.ఎస్ నాయకుల పనే అని , గతంలో చేగ్యాం ముంపు బాధితులు వందల సార్లు క్యాంప్ ఆఫీస్ ల చుట్టూ తిరిగినా పరిహారం అందలేదని  , బి.ఆర్.ఎస్ నాయకులు ప్రతి ఒక్కరి దగ్గర లంచాలు వసూలు చేశారని, మేము సమయభావంతో ఉన్నాం కాబట్టి విప్  అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ చొరవతో నష్ట పరిహారంను ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే విడుదల చేశారని అన్నారు. ఇప్పుడికైన విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరీ నీ ఏకవచనంతో పిలిస్తే  , తప్పుగా మాట్లాడితే మేము ఊరుకోమని మీ సవాలును స్వీకరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డైరెక్టర్లు,మాజీ సర్పంచులు  , మండల సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# దారి దోపిడీకి పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 23 : జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ పరిధిలోని ఇబ్రహీం పట్నం మండలం బండలింగాపూర్ వద్ద ఈ నెల 21న రాత్రి  సమయంలో ఆర్మూర్ వైపు నుండి మొక్కల లోడుతో ఉన్న ఐచర్ వ్యాన్ డ్రైవర్ సుధాగోని గంగాధర్ గౌడ్ పై  దాడి చేసి 5 వేల దోపిడీ చేసిన ముగ్గురు నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు మెట్ పల్లి  డిఎస్పి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్ లో నిందితులను అరెస్ట్ చూపి వివరాలు వెల్లడించారు. మేడిపల్లికి చెందిన ఏనుగు వంశీ, మెట్పల్లికి చెందిన  బైండ్ల వేణు, బండలిం గాపూర్ కు చెందిన కైరా వెంకటేష్ అలియాస్ రవి గౌడ్ లు బాధితుని వద్ద సెల్ ఫోన్, రూ 5000 లాక్కొని ఎవరికైనా చెపితే చంపుతామని బెదిరించారన్నారు. వారి వద్ద గల పల్సర్ బైక్  కవర్లో 200 గ్రాములు గంజాయి ప్యాకెట్  స్వాధీన పరచుకొని  బైకు, డబ్బులను, సెల్ఫోన్లను గంజాయిని స్వాదీనం చేసుకున్నామన్నారు.  నేరస్తులను 48 గంటలలో పట్టుకున్న సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ అనిల్,కిరణ్ కుమార్ లను డీఎస్పీ ఉమామహేశ్వరరావు అభినందించారు.

